క్లుప్తంగా

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

జగదేవ్‌పూర్(గజ్వేల్): టీఎస్‌యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌కిరణ్, మండలాధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ ధ్యేయం

మర్కూక్(గజ్వేల్): మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఆర్టీయూ బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాజం, మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వైభవంగా రుద్ర హోమం



హోమం నిర్వహిస్తున్న దంపతులు

హుస్నాబాద్: పట్టణంలోని అయ్యప్ప ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్ర హోమం నిర్వహించారు. 18 హోమ గుండాలు, 72 మంది దంపతులతో మహిమాన్వితమైన రుద్ర మహాహోమం వైభవంగా నిర్వహించారు. అనంతరం దివ్యపడునెట్టాంబడి పూజ(పడిపూజ) చేసిన అనంతరం భిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకట్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సుద్దాల చంద్రయ్య దంపతులు, ఆలయ కమిటీ నిర్వాహకులు వడ్డెపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలకు రామాలయం ముస్తాబు



పాములపర్తి సీతారామాలయం

మర్కూక్(గజ్వేల్): పంచదశ వార్షికోత్సవాలకు మర్కూక్ మండలం పాములపర్తి సీతారాముల కోవెల ముస్తాబైంది. గురు, శుక్ర వారాల్లో రెండురోజుల పాటు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ వ్యవస్థాపక సభ్యుడు షబ్నవీసు హన్మంతరావు తెలిపారు. రామాలయానికి రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించామని తెలిపారు. ప్రతిఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామలకు మహర్దశ వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్ సీతాలక్ష్మి, ఎంపీటీసీ కొమిరె మల్లేశం, శేఖర్‌బాబు, తిరుపతి, లక్ష్మణ్, సంతోష్, దేవయ్య, సురేశ్, శ్రీకాంత్, మోహన్, సుదర్శన్, అశోక్ పాల్గొన్నారు.

ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేటకమాన్: ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి, ఆర్టీసీ డీఎం సుఖేందర్‌రెడ్డి సూచించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రయాణికుల కోసం సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్‌లో లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసీపీ దేవారెడ్డి బుధవారం ప్రారంభించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోటీలు

- మహిళా దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ కాంపిటీషన్స్
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత

సిద్దిపేటకమాన్: మార్చి 8వ తేదీన అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ శ్వేత మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో ఆసక్తి గల బాలబాలికలు, యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు.

◆ 18 సంవత్సరాలలోపు బాలురకు 'పురుషుడు స్త్రీలను రక్షించే వారా లేదా హాని కలిగించేవారా?' అనే అంశంపై, బాలికలకు 'బాల బాలికలపై లైంగిక హింస నివారించడానికి ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయా?' అంశంపై ఉపన్యాస పోటీలు ఉంటాయని తెలిపారు. 18 ఏళ్లలోపు బాలురకు 'సమాజంలో మహిళలు సగం ఉన్నా అవకాశాల్లో సమానత్వం పొందుతున్నారా?' అనే అంశంపై, బాలికలకు 'స్త్రీల అభివృద్ధి పురుషుల పతనానికి కారణం కాదు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు.

◆ బాలబాలికలకు 'షీటీం'పై చిత్రలేఖనం(పెయింటింగ్) పోటీలు నిర్వహిస్తామన్నారు. మార్చి 03 తేదీన అన్ని మండల కేంద్రాల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. ఇక్కడ మొదటి, రెండో స్థానాల్లో గెలుపొందిన వారిని ఎంపిక చేసి మార్చి 06వ తేదీన సిద్దిపేట పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో తిరిగి వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి బహుమతిగా రూ.5వేల నగదు, రెండో బహుమతి రూ.3వేల నగదు అందజేస్తామన్నారు.



పోలీసు కమిషనర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న సీపీ ఎన్.శ్వేత

మండలాల వారీగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు..

◆ సిద్దిపేట అర్బన్ 1(కొండ భూదేవి ఫంక్షన్ హాల్, సిద్దిపేట), సిద్దిపేట అర్బన్ 2(వడ్డేపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్), సిద్దిపేట రూరల్(తోర్నాల గ్రామ ఫంక్షన్ హాల్), నారాయణరావుపేట(నారాయణరావుపేట గ్రామ ఫంక్షన్‌హాల్), చిన్నకోడూరు (ముదిరాజ్ ఫంక్షన్ హాల్), నంగునూరు(జెడ్పీహెచ్ఎస్ స్కూల్), బెజ్జంకి(గోకుల్ ఫంక్షన్ హాల్), మిరుదొడ్డి(రైతు వేదిక), దుబ్బాక(హెచ్‌వీ డిగ్రీ కళాశాల), తొగుట(తొగుట మార్కెట్ యార్డ్), రాయపోల్(జీఎల్ఆర్ గార్డెన్), దౌల్తాబాద్(వీఆర్ఆర్ ఫంక్షన్ హాల్), కొండపాక(వైష్ణవి ఫంక్షన్ హాల్), గజ్వేల్(మహతీ ఆడిటోరియం), వర్గల్(లక్ష్మీమాధవ ఫంక్షన్‌హాల్, గౌరారం), ములుగు(వీపీజే ఫంక్షన్ హాల్, వంటిమామిడి), మర్కూక్(జెడ్పీహెచ్ఎస్ స్కూల్), జగదేవ్‌పూర్(ప్రభుత్వ జూనియర్ కళాశాల), చేర్యాల(ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆకునూరు రోడ్డు, కొమురవెల్లి), కొమురవెల్లి(ముదిరాజ్ కమ్యూనిటీ హాల్), మద్దూర్(తాజ్ ఫంక్షన్ హాల్), దూళ్మిట్ట(జెడ్పీహెచ్ఎస్ స్కూల్), హుస్నాబాద్(కేజేఆర్ ఫంక్షన్ హాల్ ఎల్లమ్మ బజార్, హుస్నాబాద్), కోహెడ(వెంకటేశ్వర గార్డెన్), అక్కన్నపేట (జెడ్పీహెచ్ఎస్, మల్లంపల్లి గ్రామం)

◆ 18 సంవత్సరాలు నిండిన యువతకు సిద్దిపేట పోలీసు కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 4వ తేదీన ఉదయం వ్యాసరచన(1 గంట సమయం), మధ్యాహ్నం ఉపన్యాస పోటీలు(5 నిమిషాలు), పెయింటింగ్‌పై పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 3వ తేదీవరకు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీరికి లింగ వివక్ష, గృహహింసకు కారణం, ఈ విషయంలో గృహహింస నివారణ చట్టాలు సరిపోతాయా అనే అంశంపై వ్యాసరచన పోటీలు, లాక్‌డౌన్ సమయంలో సైబర్ సేఫ్టీపై ఎటువంటి ప్రభావం పడింది అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరుగుతాయన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.3వేలు అందజేస్తామన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వసతులపై ఆరా తీశారు. అనంతరం ఐఏఎస్ వెంకటనరసింహారెడ్డిని పరామర్శించారు. జానాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, ఎంపీటీసీ కవిత, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

గజ్వేల్‌రూరల్: ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వసతులు, సౌకర్యాలను కల్పిస్తూ ప్రజారోగ్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతరావుపల్లి, రంగంపేట గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ బెల్లె కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల ఆశయ సాధనకు కృషి

ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు రాములు

గజ్వేల్: మాదిగ అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఎంఎస్‌పీ(మహజన సోషలిస్టు పార్టీ) రాష్ట్ర నాయకులు మైస రాములుమాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ గజ్వేల్ ఇన్‌చార్జి సుంచు రమేశ్‌మాదిగ, నాయకులు ఆంజనేయులు, నర్సింలు, పోతగళ్ల లింగం, అశోక్, వేణు, సుధాకర్, రాజు, యాదయ్య పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలు బుధవారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి జెండా ఆవిష్కరించి మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామ్, పట్టణ అధ్యక్షుడు కిషోర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అనిల్, దామోదర్, యాదయ్య, నాగరాజు, నర్సింగరావు, విజయ్, రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ నాయకులు

పార్టీలకతీతంగా అభివృద్ధి

మద్దూరు ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల పరిధిలోని ఎంపీటీసీలను గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారాలపై ఆరా తీశారు. గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరిగే విధంగా కృషి చేద్దామన్నారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా పాటుపడుతామన్నారు. మంత్రి హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిలు మద్దూరు, దూళ్మిట్ట మండలాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సహకరించడం లేదని, ఈజీఎస్ నిధులను నిలిపివేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన రెబర్తి ఎంపీటీసీ కూరేళ్ల రాజు ప్రస్తుతం బీజేపీలో చేరి, మండల పరిషత్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి విమర్శలను పట్టించుకోమని, ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే ఓటుతో ప్రతిపక్షాలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుమలతమల్లేశం, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

వ్యవసాయ బావులకు రాత్రిపూట మాత్రమే విద్యుత్

కొమురవెల్లి(సిద్దిపేట): మార్చి 2 నుంచి 5వ తేదీవరకు కొమురవెల్లి మండలంలోని అన్ని వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ కనకయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. దేవన్నపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా జనగామ 400 కేవీ సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకునే కారణంగా నేటి నుంచి 5వ తేదీవరకు ఉదయం పూట వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసి రాత్రి వేళల్లో సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో..

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు, దూళ్మిట్ట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈనెల 2వ తేదీ నుంచి రాత్రి పూట మాత్రమే వ్యవసాయ బావులకు విద్యుత్ సరాఫర జరుగుతుందని మద్దూరు, దూళ్మిట్ట ఏఈలు సుధీర్‌బాబు, శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్

సిద్దిపేటరూరల్: అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. బుధవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సిద్దిపేట సీడీపీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతిలు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న టీఏ డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఐసీడీఎస్ బలోపేతానికి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

పది ప్రతిభా పరీక్ష విజయవంతం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి ప్రతిభ పరీక్ష బుధవారం విజయవంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రతిభ పరీక్షా ప్రశ్న పత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి, ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు మధు, లక్ష్మణ్, వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన



విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుబ్బాకటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డు ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మీసంజీవరెడ్డి హాజరై విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి,
ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి పక్షాల నేతలు ఎన్ని ఆరోపణలు చేసినా రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ బాలేశంగౌడ్, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్, మండల అధ్యక్షురాలు కావ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న దృశ్యం

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

ములుగు(గజ్వేల్): నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ములుగు మండల జెడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మఅర్జున్‌గౌడ్ అన్నారు. మండలంలోని బస్వాపూర్‌లో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మలింగం, ఉపసర్పంచ్ బాబుగౌడ్, నాయకులు సత్యనారాయణగౌడ్, వెంకటస్వామి, గణేశ్, నర్సింలు, కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు చిన్ననాటి నుంచే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని మండల విద్యాధికారి యాదవరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సంబురాల్లో భాగంగా ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక మేళాను నిర్వహించారు. ఈ మేళలో భాగంగా విద్యార్థులు 150 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: ప్రజలకు ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించి విద్యార్థులు తమలోని ప్రతిభ చాటాలని గజ్వేల్ సీఐ వీరప్రసాద్, అగ్నిమాపకశాఖ అధికారి సురేశ్‌లు పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల సెయింట్ మేరీస్ విద్యానికేతన్‌లో రెండో రోజు జాతీయ సైన్స్‌డే సందర్భంగా బుధవారం విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిట్స్‌ను తిలకిస్తూ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సెయింట్ మేరీస్ పాఠశాల కరెస్పాండెంట్ ఇన్నారెడ్డి, డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాయప్ప పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈఓ యాదవరెడ్డి

ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్: తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న లక్షలాది మంది ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చి, నామినేట్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామి, జిల్లా అధ్యక్షుడు బాసం వంశీధర్, నాయకులు అనంతస్వామి, వెల్దండి సంతోష్, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

దుబ్బాకలో బీజేపీకి ఎదురులేదు

ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీకి ఎదురులేదని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో దుబ్బాక మండలం గోసాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు మాడుగుల అశోక్‌యాదవ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి విద్యార్థులు, యూత్ ప్రత్యేక బలం అన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. రాష్ట్ర నాయకుడు బాలేశ్‌గౌడ్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, సుభాష్‌రెడ్డి, సుంకోజి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

సంక్షిప్త వార్తలు

◆ **గ్రామాభివృద్ధే లక్ష్యం**

తొగుట(దుబ్బాక): మండలంలోని బండారుపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో రూ.15లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ శారదరఘోత్తంరెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలతకనకయ్య, ఉపసర్పంచ్ రమేశ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సతీశ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, వెంకటస్వామి, రాజిరెడ్డి, భిక్షపతి, నర్సింలు పాల్గొన్నారు.

◆ **ఆదరణ చూసి ఓర్వలేకే దాడులు**

నంగునూరు(సిద్దిపేట): రేవంత్‌రెడ్డి చేస్తున్న యాత్రకు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఆయనపై దాడి చేశారని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. బుధవారం పార్టీ నాయకులతో కలసి నంగునూరులో విలేకరులతో మాట్లాడారు. ప్రజల వద్ద సమస్యలపై ప్రస్తావిస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ పాలపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఆయన వెంట చెలికాని యాదగిరి, కృష్ణ, హరిప్రసాద్, వేణుగౌడ్ ఉన్నారు.

◆ **గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కృష్ణాగౌడ్**

తొగుట(దుబ్బాక): మండలంలోని లింగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా అల్వాల కృష్ణాగౌడ్ ఎన్నికయ్యారు. గ్రామ శివారులోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చేపూరి ఎల్లాగౌడ్, కోశాధికారిగా చేపూరి నర్సింలుగౌడ్, డైరెక్టర్లుగా నందారం మంగ, బండారు వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి ఎన్నికల అధికారి వారికి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

◆ **ఉత్తమ ఫలితాలు సాధించాలి**

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గజ్వేల్ సీఐ వీరప్రసాద్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ టెస్ట్ పరీక్షా పత్రాలను యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

◆ **అక్షరాస్యతపై అవగాహన**

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులో బుధవారం ఏపీజీవీబీ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ బ్యాంకుల్లో అమలవుతున్న వివిధ పథకాలు, సామాజిక భద్రతపై సతీశ్ కళాబృందంతో ఆట, పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమేశ్‌చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, సిబ్బంది ప్రవీణ్, నరేశ్, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీఏ అంజలి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎల్‌ఓసీ అందజేత**

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన చొప్పరి రాజేశ్వరి ఓ వ్యాధితో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్ కుమార్ మంత్రి హరీశ్‌రావుకు విషయం తెలుపగా రూ.2లక్షల 50 వేల ఎల్‌ఓసీని మంజూరు చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులకు బుధవారం పలువురు ఎల్‌ఓసీ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు, కిరణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కార్తీక్, ఇక్బాల్, ఉదయ్, కుమార్, బాబు, రాజు, భాను, ప్రసాద్ ఉన్నారు.

◆ **జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ**

గజ్వేల్‌రూరల్: నట్టల నివారణ మందులను వేయడంతో మేకలు, గొర్రెల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పశువైద్యశాఖ ఏడీ రమేశ్‌బాబు పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లిలో బుధవారం జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

◆ **నిరుపేద కుటుంబానికి సాయం**

సిద్దిపేటరూరల్: పేద ప్రజల కోసమే ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఏర్పాటు చేశానని చైర్మన్ చక్రధర్‌గౌడ్ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్ కుటుంబాన్ని చక్రధర్‌గౌడ్ పరామర్శించి, రూ.50వేల ఆర్థిక సాయంతోపాటు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.

◆ **కాంగ్రెస్‌లో పలువురి చేరిక**

మద్దూరు(హుస్నాబాద్): మండలానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు జెడ్పీటీసీ గిరికొండల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆయన కోరారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రతో పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.

◆ **ఆయిల్‌పామ్ సాగుపై రైతుల ఆసక్తి**

నంగునూరు(సిద్దిపేట): సిద్దిపేట నియోజకవర్గంలో రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని ఆయిల్‌పామ్ ఫార్మర్స్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్ద సోమిరెడ్డి అన్నారు. పాలమాకుల సొసైటీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి వెంకటాపూర్‌లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ పంటను బుధవారం సోమిరెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు నంగునూరు, సిద్దిపేట, చిన్నకోడూర్ మండల రైతులు పెద్ద ఎత్తున ఆయిల్‌పామ్ పంట సాగు చేశారన్నారు. శాస్త్రవేత్తలు, హార్టికల్చర్ అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నంగునూరు సొసైటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

◆ **నిందితుడిని ఉరి తీయాలి**

హుస్నాబాద్: హిందూ అమ్మాయిలపై జరుగుతున్న కుట్రలను, లవ్ జిహాద్ పేరుతో జరుగుతున్న హత్యలను నిర్మూలించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని జిల్లా సహ సంయోజక్ పూదరి వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశాడు. డాక్టర్ దరావత్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను ఉరి తీయాలని బుధవారం ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్రకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని పట్టణ సంయోజక్ ప్రశాంత్, భాస్కర్, విష్ణు, సంపత్ ఉన్నారు.

◆ **అర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించాలి**

హుస్నాబాద్: డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో సర్వే చేసిన అధికారులు, మున్సిపల్ పాలకవర్గం అర్హులకు అన్యాయం చేశారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ ఆరోపించాడు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ.. సర్వే అధికారులు డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు కేటాయించకుండా అనర్హులకు కేటాయించారన్నారు. తక్షణమే రీ సర్వే చేయించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని మల్లేశ్ డిమాండ్ చేశాడు. సమావేశంలో సీపీఐ నాయకులు కుదురత్, లబ్ధిదారులు రమాదేవి, రషీదాబేగం, కల్యాణి, రాజవ్వ, రవళి, శభానబేగమ్ తదితరులు ఉన్నారు.